కూటమి ఎమ్మెల్యే బేబినాయన కు పలు శాఖల అధికారుల నుండి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యేగా అధిక మెజార్టీ తో విజయం సాధించిన జనసేన బిజెపి టిడిపి కూటమి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కేకే రంగారావు(బేబినాయన)కు పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు కలిసి అభినందనలు తెలుపుతున్నారు. స్థానిక సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీనివాసరావు, రాంబద్రపురం ఎస్ఐ జ్ఞాన ప్రసాద్, ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలిపారు. మెప్మా టిపిఆర్ జగన్మోహన్రావు ఆధ్వర్యంలో మెప్మా సిబ్బంది ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో గల పోలు మండలాలు గ్రామాల నుండి టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున రాజా ప్యాలెస్ చేరుకుంటున్నారు. అభినందనలు తెలపడానికి వచ్చిన తొలి శాఖ అధికారులను ఎమ్మెల్యే బేబీ నాయన ఆప్యాయంగా పలకరిస్తున్నారు.

నేల నూతిలో పడ్డ ఎద్దు : బయటకు తీసిన రైతులు

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం వెలగవలస గ్రామానికి చెందిన మురిపాక రమణ అనే రైతు రెండు ఎద్లు పొలంలోకి మేపు కోసం తీసుకువెళ్లగా ప్రమాదవశాత్తు ఒక టి నేల నూతిలో పడిపోయింది. ఆ నూతిలో ఊరికి దగ్గర ఉండడంతో చుట్టుపక్కల ఉన్న రైతులు చూసి జేసిబీ సహాయంతో గంట పాటు నూతిలో శ్రమించి ఆ ఎద్దుకు తాడుకట్టి బయటకు తీశారు. మూగజీవి ప్రాణంకు ఎటువంటి హానీ కలగకపోవడంతో రైతు ఊపిరిపీల్చుకున్నారు.

ఎమ్మెల్యే బేబీ నాయనను కలసిన టీడీపీ సీనియర్ నాయకులు

విశాలాంధ్ర-డెంకాడ : డెంకాడ మండల తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే వర్యులు బేబినాయనని బొబ్బిలి కోటలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు డెంకాడ మండలం మాజీ పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు డెంకాడ మండల పార్టీ సెక్రటరీ కొయనేని రమణ యాదవ సాధికార సమితి కన్వీనర్ కొర్నాన అదిబాబు ఎంపీటీసీ పసుపులేటి గోపి డెంకాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు తదితరుల పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో విధానపరమైన చర్యలు తప్ప, విధ్వంసకర చర్యలకు తావు లేదు

మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం : ప్రజాస్వామ్యంలో విధానపరమైన చర్యలే తప్ప, విధ్వంసకర చర్యలకు తావు లేదని జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ కార్యాల యంలో శుక్రవారం ఆయప మీడియా సమావేశంలో మాట్లాడారు. విజయనగరం కేంద్రంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి పరిసరాలలో కూటమి నాయకులు విధ్వంసకర సంఘటనలు పాల్పడడం చాలా బాధాకరమని, ప్రభుత్వ ఆస్తులపై దాడులు దురదృష్టకరమని జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మండలం ఉత్తరా పల్లి గ్రామంలో గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రంలో శిలాఫలకాలు ధ్వంసం చేసి ప్రభుత్వ ఆస్తికి నష్టం చేకూర్చడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్యని పేర్కొన్నారు. ఈ విధ్వంసకర ఘటనలను జిల్లా అధికారి యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లామని, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేలా జరిగిన ఈ దాడులపై చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. జిల్లాలో అక్కడక్కడ మా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసే వాతావరణము కలిగించినప్పటికీ.వారంతా సంయమనంతో వ్యవహరించాలని మేము సూచించామని, నూతన ప్రభుత్వం ఏర్పడేటప్పుడు ఇటువంటి సంఘటనలు మామూలే కానీ, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని కూటమ నాయకులు తమ కార్యకర్తలను అదుపు చేయాలని సూచించారు. అనేక సంవత్సరాలుగా రాజకీయాల్లో ప్రతిపక్షంలో కాని అధికార పక్షంలో కాని ఎప్పుడు ఇలాంటి సంఘటనలను చేయలేదు, ప్రోత్సహించలేదని.. మరీ ముఖ్యంగా శాంతియుతంగా ఉన్న ఉత్తరాంధ్ర లాంటి ప్రాంతంలో ఇలాంటి ఘటనలు బాధాకరమని శ్రీనివాసరావు అన్నారు.కూటమి నాయకులకు ప్రజలు తమకు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా మెలగాలని, ప్రభుత్వ ఆస్తులపై ఇటువంటి దాడులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయొద్దని సూచించారు సమావేశంలో .రాష్ట్ర వెలమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, చీపురుపల్లి జడ్పిటిసి ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కొండపల్లి కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-డెంకాడ: గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి శ్రీనివాసరావు ని విజయనగరం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు డెంకాడ మండలం మాజీ జడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు డెంకాడ మండల పార్టీ సెక్రటరీ కొయనేని రమణ యాదవ సాధికార సమితి కన్వీనర్ కొర్నాన అది బాబు ఎంపీటీసీ పసుపులేటి గోపి డెంకాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు తదితరుల పాల్గొన్నారు.

ఎస్.కోట శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపుకోట శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రాఫ్ట్ టీచర్ అంబటి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ రామకృష్ణ, లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ మాట్లాడుతూ 24 రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు నిరంతరం గ్రంథాలయాన్ని సందర్శించి అవసరమైన పుస్తకాలు చదవడం, రాసుకోవడం వంటివి కొనసాగించాలని సూచించారు. ఇక చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. కాగా చదరంగం, క్యారంబోర్డు వంటి ఆటల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

అదితి గజపతిరాజుకు అభినందనలు తెలిపిన మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం శాసన సభ్యురాలుగా ఎన్నికైన పూసపాటి అదితి గజపతిరాజును నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు ఈరోజు బంగ్లాలో మర్యాద పూర్వకంగా కలుసుకొని, పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందనలు తెలిపారు. ఆయనతో పాటు వివిధ విభాగాల అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. అదితి గజపతిరాజును కలిసిన వారిలో సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండవల్లి సాంబమూర్తి, ఈఈ కే.శ్రీనివాస రావు,ఏసిపి.అమ్మాజీ రావు, మేనేజర్ ప్రసాదరావు,ఆడిట్ అధికారి లూథర్ పాల్, టిపిఆర్ఓ సింహాచలం, గణాంక అధికారి రోజావెంకటలక్ష్మీ, డిఈలు,ఏఈలు,ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దలకు ఒక న్యాయం... పేదలకు మరొక న్యాయమా?

నగరపంచాయతీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేదని అధికారులపై కౌన్సిలర్లు ధ్వజం

నగరపంచాయతీ ఆదాయాన్ని పెంచాలని హితవు

కోట్లాది రూపాయలు బకాయిలు పెట్టిన నెల్లిమర్ల జూట్‌మిల్ పై చర్యలేవి?

వాడీ వేడిగా కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-నెల్లిమర్ల : పెద్దలకు ఒక న్యాయం పేదలకు మరొక న్యాయమా, నగర పంచాయతీలో అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులపై కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన శుక్రవారం వాడీ వేడిగా జరిగింది. ఈ సందర్భంగా 6, 7, 3 వార్డు కౌన్సిలర్లు లెంక హైమావతి, మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు నెల్లిమర్ల పట్టణంలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు, కమిషనర్ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజ మెత్తారు. పట్టణంలో మొయిద జంక్షన్ వద్ద గల సినిమా థియేటర్ ఆవరణలో ఎటువంటి అనుమ తులు లేకుండా ఐదు అంతస్తుల భవనం ఏడాదిగా నిర్మాణం చేపడితే అధికా రులు అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం దారుణమని అన్నారు. అదే పేదలు ఇళ్ల నిర్మాణాలు చేపడితే సవాలక్ష రూల్స్ చూపించి నిర్మాణాలు ఆపి వేస్తారని, పెద్దలకు ఒక న్యాయం పేదలకు మరొక న్యాయమా అని ప్రశ్నించారు. నగరపంచాయతీకి ఆదాయం వచ్చే మార్గాలు చూపించాలని హితవు పలికారు. అలాగే మిమ్స్ ఆసుపత్రిలో నిర్మాణాలపై దృష్టి సారించాలని సూచించారు. నెల్లిమర్ల జ్యూట్ మిల్ యాజమాన్యం నెల్లిమర్ల పంచాయతీ ఉన్నప్పటి నుంచి పన్నులు చెల్లించకపోవడం వల్ల కోట్లాది రూపాయలు బకాయిలు పేరుకు పోయాయని అన్నారు. ఏమైనంటే ఆయా యాజమాన్యాలు కోర్టుకు వెళుతున్నాయని అధికారులు కుంటుసాకులు చెప్పడం మానివేసి అక్రమంగా నిర్మాణాలపై ప్రారంభంలోనే ఉక్కుపాదం మోపాలని చెప్పారు. అవసరమైతే పోలీసులు సహకారం తీసుకోవాలని సూచించారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం వల్ల నగరపంచాయతీ ఆదాయానికి భారీగా గండిపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నగరపంచాయతీ ప్రతి బడ్జెట్ కి సంబంధించి ఆదాయం, వ్యయాలు కౌన్సిలర్లకు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని కోరారు. దీనికి సమాధానంగా మీకు నచ్చిన అధికారులను తీసుకొచ్చి పనులు చేసుకోవాలని కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ బదులివ్వడంతో కౌన్సిలర్లు ఆయనపై అసహనం వ్యక్తం చేశారు. నాలుగో వార్డులో శిథిలావస్థలో ఉన్న బావిని ప్రమాదాలు జరగకుండా రూ.1.20 లక్షలు వ్యయంతో పూడ్చడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. నగరపంచాయతీలో 20 వార్డుల్లో లైట్లు మరమ్మతు చేయడానికి రూ.25వేలతో నిచ్చెన కొనుగోలు చేయడానికి కౌన్సిల్ తీర్మానించింది. సమావేశంలో వైస్ చైర్మన్లు సముద్ర రామారావు, కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

తాడే..ఉరితాడై..క్వారీ కార్మికుడు ప్రమాదవశాత్తు మృతి

ధర్మవరం గ్రామంలో విషాదం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: లోతేటి అప్పారావు(46) అనే కార్మికుడు రాళ్లు కొడుతుండగా పైనుండి కిందకి జారిపడటంతో నడుముకి కట్టుకున్న తాడే ఉరితాడుగా మారి మృతిచెందిన విషాద సంఘటన ఎస్.కోట మండలం, ధర్మవరం గ్రామ శివారున గల దెయ్యాలమెట్ట రాతి క్వారీ వద్ద శుక్రవారం ఉదయం జరిగింది. ఈ ప్రమాద సంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల వివరాలివి. దెయ్యాలమెట్ట ఎత్తుగా ఉన్న క్వారీపై ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నడుముకి తాడు కట్టుకుని కార్మికుడు అప్పారావు పైన రాళ్లు కొడుతూ ప్రమాదవశాత్తు కిందకు జారిపోయాడు. దీంతో నడుముకి కట్టుకున్న తాడు మెడకు సైతం గట్టిగా బిగుసుకోవడంతో ఉరితాడుగా మారిపోయి పైన వేలాడుతూ మృతి చెందాడని స్థానికులు వెల్లడించారు. ఇక లోతేటి అప్పారావు ట్రాక్టర్ డ్రైవర్ గా, ఆటో కార్మికునిగా ఉంటూనే ఖాళీ సమయాల్లో క్వారీలో పనికి వెళ్తుంటాడని మృతుని భార్య, కుమారుడు తెలిపారు. ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ నడుముకి కట్టుకున్న తాడే అప్పారావు ప్రాణాలను తీసుకోవటం పట్ల తోటి కార్మికులు, మృతుని తల్లి, భార్య, కుమారుడు కుటుంబీకులు బోరున విలపించారు. ఎన్నో కష్టాలు పడుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న అప్పారావు విధి రాత ఇలా ఉంటే ఏం చేయగలమని స్థానికులు, ఆటో డ్రైవర్లు కళ్లనీళ్ల పర్యంతమయ్యారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ధర్మవరం ఆటో డ్రైవర్లు మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయమందించారు.

వైసీపీ నాయకులు, కార్యకర్తలకు తోడుగా ఉంటా..

మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తల కష్టనష్టాలలో తనతో పాటు మాజీమంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్ (చిన్న శ్రీను) తోడుగా ఉంటామని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమను కలవొచ్చని ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఎస్.కోటలోని తన కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో ఎన్నికల్లో పార్టీ ఓటమిపై కడుబండి శ్రీనివాసరావు శుక్రవారం ముందుగా విశ్లేషణ చేశారు. ఈ సందర్భంగా వెన్నంటే ఉన్న వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ ముందుగా నియోజ కవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన కోళ్ల లలితకుమారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక ఈ ఎన్నికల్లో తాము ఓటమి చెందటానికి మా పార్టీ కన్నా టీడీపీ ఎక్కువ సంక్షేమ పథకాలు అందిస్తుందన్న ఆశతో ప్రజలు, ఉద్యోగులు, ముఖ్యంగా యువత వారిని గెలిపించారని గుర్తు చేశారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల ఆశలను టీడీపీ నిలబెట్టుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపై తాము ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజల తరపున ఎటువంటి పోరాటాలైనా చేయటానికి సిద్ధంగా ఉంటామని వెల్లడించారు. ఈ ఐదేళ్లు తాను ఎమ్మెల్యేగా ఉండేందుకు అవకాశం ఇచ్చిన ఎస్.కోట నియోజకవర్గ ప్రజలకు కడుబండి శ్రీనివాసరావు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, వైఎస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, ధర్మవరం ఎంపీటీసీ డోల కనక మహాలక్ష్మి, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

కిమిడి నాగార్జునను అభినందించిన నారా లోకేష్

విశాలాంధ్ర-చీపురుపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను తాడేపల్లి లోని లోకేష్ స్వగృహంలో తెలుగుదేశం పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చీపురుపల్లి నియోజకవర్గంతో పాటు విజయనగరం పార్లమెంటు స్థానం పరిధి లోని ఉన్న నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఎంపీ, ఎమ్మెల్యేల గెలుపునకు కష్టపడ్డావంటూ లోకేష్ నాగార్జునను అభినందించారు. నరసన్నపేట, ఆముదాలవలస, సాలూరు, పార్వతీపురం నియోజకవర్గాల్లో స్టార్ క్యాంపైనర్ బాధ్యతలను చేపట్టి ఆ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి వారి విజయంలోనూ భాగస్వామ్యం అవ్వడం గొప్ప విషయం అన్నారు. మీరు నా వారు. మీతో చాలా పని ఉందని నాగార్జునతో లోకేష్ అన్నారు. అని కిమిడి నాగార్జున తెలిపారు.

నారా లోకేష్ కు కిమిడి నాగార్జున అభినందనలు

విజయనగరం అర్బన్: అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యులు నారా లోకేష్ ను విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అమరావతి లో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి కార్యకర్తలను పరామర్శించిన రామ్ మల్లిక్‌నాయుడు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలోని గొట్టిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుంకరి పెద్ద సత్యనారాయణ కు గుండె ఆపరేషన్ అయింది. అలాగే కొర్లాం టిడిపి కార్యకర్త ఉత్తరవల్లి సత్యనారాయణకు యాక్సిడెంట్ జరిగింది. విషయం తెలుసుకొని. తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డే సన్యాసినాయుడు, సీనియర్ నాయకులు కోట్ల మోతి నాయుడు, సుబ్బరాజు, కె ధనంజయ, ఆర్. వరం, ఎస్. రాము నాయుడు, చంటి, శ్రీరామ్, బంగారు నాయుడు, బొండా సుందర్రావు, సన్యాసి నాయుడు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నాగ మాధవికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-భోగాపురం: నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం మాధవికి అభినందనలు వెల్లివెత్తు తున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నాయకులు ఆమెకు అభినందనలు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎమ్మెల్యే మాధవి గృహానికి చేరుకొని ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికలలో తనను గెలిపించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు దాహార్తిని తీర్చేందుకు చల్లని మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు వి.వి.రాజేష్ తెలిపారు. శుక్రవారం దాబాగార్డెన్స్ సీతారామస్వామి కోవెల వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రం వద్ద ఆయన మాట్లాడుతూ 60 రోజులుగా ప్రజలకు దాహం తీర్చేందుకు ప్రతిరోజూ మజ్జిగ అందజేస్తున్నట్లు చెప్పారు. రోటరీ క్లబ్ ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, పాలిథిన్ వాడకం నిషేధంపై ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో చేపట్టబోయే సేవాకార్యక్రమంల ప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అరుణ్‌కుమార్ సుదాని,ప్రాజెక్టు చైర్మన్లు కొల్లా సాయిమనోజ్, కృష్ణగోపాల్ అగర్వాల్, బలభద్రుని అశోక్, మంచుకొండ అశోక్, పెంటపాటి కామరాజు, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరం విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో నిర్వహించిన వివిధ రకాల పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు, పాఠకులకు గురువారం వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా క్యారమ్స్, కథలు చెప్పడం, పాటలు పాడడం, డాన్సులు వేయడం, వ్యాసరచన పోటీలు వంటి కార్యక్రమాలలో పాల్గొన్న 40 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉపాధ్యాయుల ద్వారా అందజేసినట్లు శాఖా గ్రంధాల అధికారి బి మేరీ నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు, పాఠకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు :

ఎస్సై ఏఎం రాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ ఏఎం రాజు అన్నారు శుక్రవారం జిల్లా ఎస్పీ ఎం.దీపిక, ఐపిఎస్ ఆదేశాలతో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్ ఎస్సై శ్రీ ఎ.ఎం.రాజు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడిన యువతకు కౌన్సెలింగ్ నిర్వహించి, వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం సేవిస్తున్నారని దీనివల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. కావున మద్యం సేవించిన వ్యక్తులు బయటకు రాకూడదన్నారు. ఇప్పటికే అనేక ప్రదేశాల్లో దీనిపై అవగాహన కల్పించడం మార్పు లేదన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం శాఖా గ్రంధాలయంలో గత నెల 15 నుండి జూన్ 7 వరకు వరకు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో గ్రంధాలయాలు సద్వినియోగం చేసుకుంటే అపారమైన జ్ఞానం మన సొంతమవు తుందని ఎంఈఓ-2 త్రినాథరావు ఎక్స్-ఎంఈఓ ఏం.సత్యన్నా రాయణ అన్నారు. వేసవి విజ్ఞాన శిభిరంలో ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇరవై నాలుగు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తక పఠనం కథలు చదివించడం, చెప్పించడంతో పాటు చిత్రలేఖనం, వకృత్వం, వ్యాసరచన, క్విజ్ ఆటలపోటీలు నిర్వహించి విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసామన్నారు. కార్యక్రమానికి ఎక్స్-ఎంఈఓ సత్యన్నారాయణ, ఎంఈఓ జీ.పాపారావు, క్రాఫ్ట్ ఉపాధ్యాయులు విస్సు, తెర్లాం-5 అంగన్వాడీ కార్యకర్త వై.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం పనులు వేగవంతం చేయండి

కూటమి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కేకే రంగారావు

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక పట్టణం ఐటిఐ కాలనీ దరిలో నూతనంగా నిర్మించబడుచున్న ఇండోర్ స్టేడియం పనులు వేగ వంతం చేయాలని కూటమి ఎమ్మెల్యే ఆర్వి ఎస్‌కేకే రంగారావు (బేబినాయన) మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి ను ఆదేశించారు. శుక్రవారం కూటమి ఎమ్మెల్యే ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించారు. పనులు త్వరగతిలో పూర్తి చేయాలని పనులు నాణ్యతతో చేపట్టాలని కోరారు.బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి సూచనలు చేశారు. తదుపరి స్థానిక బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ ను పర్యవేక్షించి ప్రజల సౌకర్యార్థం కాంప్లెక్స్ ఉన్న సదుపాయాలు ఏవిధంగా ఉన్నాయని ప్రయాణికులను అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాంబార్కి.శరత్‌బాబు, ఏం సి చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు, టిడిపి ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి న్యాయబద్ధ పాలన అందిస్తా ...

కూటమి ఎమ్మెల్యే బేబినాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: నియోజకవర్గ పరిధిలో సమస్యలపై జనసేన బిజెపి టిడిపి టిడిపి నాయకులు సహకారంతో మంచి అధికారులతో అభివృద్ధికి న్యాయబద్ధ పాలన అందిస్తానని అందుకు ప్రజలు అధికారులు సహకరించాలని కూటమి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కేకే రంగారావు (బేబీ నాయన) కోరారు . శుక్రవారం రాజా ప్యాలస్లో కూటమి ఎమ్మెల్యేగా విజయం సాధించిన మొట్టమొదటి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూటమి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఎమ్మెల్యే గా అధిక మెజార్టీతో విజయానికి కారకులైన పార్టీ నాయకులకు అభిమానులకు ప్రజలకు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు పైన ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కారానికి కృషిచేసి అభివృద్ధి చేస్తానని అందుకోసం ప్రజలు సహకరించాలని కోరారు .

గత ఐదు సంవత్సరాలగా నియోజకవర్గ పరిధిలో సాగునీరు తాగునీరు రహదారుల నిర్మాణాల్లేక అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. గ్రామాల్లో అభినందన సభలు, సన్మానాలు అటువంటి కార్యక్రమంలో ఏర్పాటు చేయవద్దని నాయకులకు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలన పై ప్రజా ఆగ్రహానికి గురై జనసేన బిజెపి టిడిపి కూటమి ప్రభుత్వానికి ఊహించని మెజార్టీ ఇచ్చారని అన్నారు. భారీ విజయానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య పాత్ర పోషించారని కొనియాడారు. ఎన్డీఏలో బిజెపి జనసేన టిడిపి కూటమి ప్రభుత్వం ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ సమావేశంలో టిడిపి [illegible]. బాబు పాలూరి, బిజెపి నాయకులు ఎం రామారావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
విజయనగరం
శనివారం 8, జూన్ 2024

కొత్త ప్రభుత్వంలో యధావిధిగా వాలంటీర్లకు జీతాలు

విశాలాంధ్ర-తెర్లాం: మండల కేంద్రంలో ఎండిఓ మధుసూదనరావు కలిసిన విలేకర్లతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పెట్టిన వాలంటీర్ వ్యవస్థ లో తెర్లాం మండలం మొత్తం మీద 336 మంది వాలంటీర్లు కొనసాగారని వారిలో ఎన్నికలకు ముందే 267 మంది రాజీనామా చేశారని, అందులో 65 మంది గంగన్న పాడు-7, కొరటాం-5, కూణాయవలస-4, లోచెర్ల-1, పనుకువలస-19, పెరుమాలి-2, సుందరాడ-4, తెర్లాం1-3, తెర్లాం 2-5, వి.చిన్నయ్యపేట- 15, ఇంకా కొనసాగుతున్నారని వారిని యధావిధిగా జీతాలు పడిపోతున్నాయని, వాలంటీర్ వ్యవస్థ పై కొత్త ప్రభుత్వం ఏర్పడినందున వారి నిబంధనలు ఎలా ఉన్నాయో, వాలంటీర్ వ్యవస్థ కొనసాగుతుందో లేదా వారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం తదుపరి వివరాలు తెలుపుతామని ఎం డి ఓ మధుసూదనరావు విలేకర్ల తో తెలిపారు.

దేశ, రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యం

భవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, సుధీర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఎన్డీఏ కూటమితోనే దేశ, రాష్ట్ర అభ్యున్నతి సాధ్యం అని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు బవిరెడ్డి శివప్రసాద్ రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ ఇమంది సుధీర్ అన్నారు. శుక్రవారం జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూఅటు దేశంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమికి మద్దతునిచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. వరుసగా మూడోసారి దేశానికి ప్రధానిగా నరేంద్ర మోడీ పగ్గాలు చేపట్టడం శుభపరిణామమని అన్నారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో కూడా ఎన్డీఏ కూటమి నుండి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నారని అన్నారు. మోడీ స్ఫూర్తి చంద్రబాబు యుక్తి పవన్ శక్తితో ఎన్డీఏ కూటమి కని విని ఎరుగని రీతిలో రాష్ట్రంలో విజయం సాధించిందన్నారు. దారుణమైన రోడ్లు, నిరుద్యోగం, గంజాయి, డ్రగ్స్, కల్తీ మద్యం, రైతుల ఆత్మహత్యలు, ఆకాశాన్ని అంటిన నిత్యావసర వస్తువులు ధరలు, చెత్తపై పన్ను,ఇసుక దోపిడీ, ఖనిజ సంపద దోపిడీ,ప్రశ్నించే వారిపై దాడి కంప్లైంట్ ఇవ్వడానికి వెళ్లిన వారి పైనే పోలీసులు కేసులు పెట్టడం ఐదు సంవత్సరాలుగా ప్రజల అనుభవించిన బాధను కసితో ఓట్ల రూపంలో బుద్ధి చెప్పారని అన్నారు.సమర్ధుడైన ప్రధాన మంత్రి దేశంలోను, సమర్ధుడైన ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్నందున కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమే ఉన్నందున శరవేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేర్చి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎం అప్పారావు దొర,బూర జగ్గారావు, మజ్జి రమేష్, అబ్దుల్ ఆదిల్, పసుపునాటి గిరిబాబు, కంది సీతారాం తదితరులు పాల్గొన్నారు

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి జనా రాజీనామా

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు జనా ప్రసాద్ ప్రకటించారు. శుక్రవారం ఆయన నెల్లిమర్లలో విలేకరులతో మాట్లాడారు. ఈ ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం ఓడిపోయిన నేపథ్యంలో నైతిక బాధ్యత వహించి రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. తన పదవి కాలంలో డైరెక్టర్గా సక్రమంగా బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. తనకు సహకరించిన అధికారులు, నాయకులకు జాన కృతజ్ఞతలు తెలిపారు.

సీబీఎస్ఈ పదిలో సత్తాచాటిన డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: డాక్టర్ వరలక్ష్మి ఇంగ్లీషు మీడియం సీబీఎస్ఈ విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో తమ ప్రతిభను చాటారు. మొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 12 మంది విద్యార్థులు డిస్టింక్షన్ విభాగం లోను, 6 గురు ప్రథమ స్థానంలోను మొత్తం 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయాన్ని సాధించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం డాక్టర్ వరలక్ష్మి, రాజేంద్రప్రసాద్ అభినందించారు. ప్రారంభం నుంచి 100శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న విధంగా విద్యార్థులను తీర్చిదిద్దితున్న పాఠశాల ఉపాధ్యాయులను డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ పాఠశాల యాజమాన్య ప్రతినిధులు అభినందించారు.

ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారిని కలిసిన వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు..

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ ను మర్యాదపూర్వకంగా తమ ఇంటి వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఎస్.కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు శృంగవరపుకోట ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ ఎప్పుడు ఏ అవసరమొచ్చినా నిస్సందేహంగా తనను కలవ వచ్చని నాయకులకు సూచించారు. తన గెలుపునకు పాటుపడిన వైస్ ఎంపీపీ సుధారాజు, సర్పంచులు, ఎంపీటీసీలకు ఎమ్మెల్యే లలితకుమారి కృతజ్ఞతలు తెలియజేశారు.

అక్కివరం ఆదర్శ పాఠశాలలో 7 .8 .9 తరగతుల లో దరఖాస్తుల కు ఆహ్వానం: ప్రిన్సిపాల్ సంధ్య

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని అక్కివరం వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలలో 7 ,8 ,9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య ఒక ప్రకటల్లో తెలిపారు ఈనెల 12వ తేదీ లోపు మోడల్ స్కూల్లో దరఖాస్తులు అందించాలన్నారు వారి వెంట చదువుతున్న తరగతి స్టడీ సర్టిఫికెట్ తో పాటు విద్యార్థి అమ్మానాన్నల ఆధార కార్డులు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు పాఠశాలలో అందజేయాలన్నారు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మెరిట్ ప్రకారం ఎంపికలు ఉంటాయన్నారు 7 తరగతిలో స్టేట్ సిలబస్ 8 ,9 తరగతిలో సెంట్రల్ సిలబస్ ఉంటాయన్నారు విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు ప్రవేశ పరీక్ష నిర్వహించే తేదీని త్వరలో తెలియజేస్తామని పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ సంధ్య తెలిపారు..

టిడిపి గెలుపుపై 301 కొబ్బరి కాయలు కొట్టిన నేతలు

విశాలాంధ్ర-పార్వతీపురం: పట్టణంలో టిడిపి గెలుపుని పురస్కరించుకొని అత్యధిక ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలో, పార్వతీపురం నియోజకవర్గంలోరావడంతో పాటు టీడీపీ నుండి పోటీచేసి విజయం సాధించిన బోలెను విజయ్ చంద్ర గెలుపు సందర్భముగా టిడిపి నాయకులు మొక్కులు చెల్లించుకున్నారు. 27వ వార్డు నేత పూసర్ల సాయిరాం, ఆధ్వర్యంలో నాలుగు రోడ్లు రోడ్లు కూడలి వద్ద భవానిమాత దేవాలయంలో 301 టెంకాయలను కొట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటిడిపి కోఆర్డినేటర్ సీతారాం, పట్టణ కౌన్సిలర్లు కోల మధు, బడే గౌరు నాయుడు, మజ్జి వెంకటేష్, టీడీపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎస్కోటలో ఉత్సాహంగా బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ముగింపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో గత 35 రోజులుగా కొనసాగుతున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ మల్ల వేణు, నారాయణ పాఠశాల ఏజీఎం శ్రీనివాసరావు, పి ఆర్ షటిల్ కోర్టు సభ్యులు మంథా సుబ్బారావు, విన్నకోట మురళి, స్పార్టన్ షటిల్ కోర్ట్ సభ్యులు జె.విజయరామరాజు, డి.వి సూర్యనారాయణ, చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు హాజరయ్యారు. అనంతరం డాక్టర్ వేణు మాట్లాడుతూ క్రీడల్లో ఇంజురీస్ సర్వసాధారణంగా ఉంటాయని, వాటిని జాగ్రత్తగా హ్యాండిల్ చేస్తూ ముందుకు సాగాలన్నారు. ముఖ్యఅతిథి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ క్రీడలో మానసిక ఉల్లాసానికి, మనోధైర్యానికి, ఉపయోగపడతాయని, ఇప్పటికీ 18 సంవత్సరాల నుండి ఈ వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం దాతల సహాయ సహకారంతో నిర్వహిస్తున్నామని అన్నారు. బ్యాడ్మింటన్ క్రీడను నలు దిశలు వ్యాపింపజేస్తున్న అపర ద్రోణాచార్యులు పొట్నూరు శ్రీరాములు ఎస్.కోటలో ఉండడం క్రీడాకారులకు ఒక వరమని కొనియాడారు. చీఫ్ కోచ్ శ్రీరాములు మాట్లాడుతూ ఎస్.కోటలో క్రీడలు మనగలుగుతున్నాయి అంటే దానికి దాతల సహాయ సహకారాలేనని, ముఖ్యంగా రఘురాజు, వారి మిత్ర బృందం సహాయ సహకారాలను కొనియాడారు. అనంతరం విద్యార్థుల మధ్య నిర్వహించిన టోర్నీలో గెలుపొందిన క్రీడాకారులకు ఇందుకూరి రఘురాజు, ఇతర అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, కోచ్ లు మొహమ్మద్ అస్లాం భరణికనా హారిక పంపాను మౌనికలు క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రజా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపుకు విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: మున్సిపాలిటీ పరిధి కోరాడ వీధిలో గల శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం కు విశేష స్పందన లభించింది. మే నెల15. నుండి జూన్ 7 వరకు గత 24 రోజులుగా లైబ్రేరియన్ ఎస్.స్వర్ణ కుమారి ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో ప్రైమరీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే గ్రంథాలయాలపై ఆసక్తి పెంచు కోవాలన్నారు.వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.మాజీ సైనికులు వివిఎస్ శర్మ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులు వినోదాలు,విలాసాలకు అలవాటు పడకుండా వారిలో దాగున్న ప్రతిభను వెలికి తీయడమే వేసవి విజ్ఞాన శిబిరం ముఖ్యోద్దేశమని అన్నారు.వేసవి శిక్షణ శిబిరాలు పిల్లలకు చాలా ఉపయోగంగా ఉంటున్నాయన్నారు.అనంతరం శిబిరంలో నిర్వహించిన పలు ఆటల పోటీలు,చిత్రలేఖనం, పాటలు తదితర పోటీల్లో పాల్గొన్న విజేతలకు మాజీ సైనికుడు వి.ఎస్. శర్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో 29వ వార్డు సెక్రటరీ, పోటీ పరీక్షల్లో పాల్గొంటున్న పాఠకులు బర్ల బేబీ ప్రత్యూష, వాసుదేవరావు, వెంకటరమణ, కుర్మరావు, దివ్య, అప్పలనాయుడు, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ కు అభినందన లేఖ అందజేసిన ఓటరు అక్షరాస్యత వేదిక ప్రతినిధులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట తాసిల్దార్ కార్యాలయంలో ఓటరు అక్షరాస్యత వేదిక ప్రతినిధులు ఉప తహశీల్దార్ భరత్ ని శుక్రవారం కలిసి భారత ఎన్నికల కమిషన్ ని అభినందిస్తూ లేఖను అందజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో వేదిక అధ్యక్షులు డి.సూర్యారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే యజమానులు, సార్వభౌములని భారత రాజ్యాంగం చెబుతున్నదన్నారు. ప్రజాస్వామ్యం అంటేనే ఎన్నికలని, ఎన్నికలు సవ్యంగా జరిగితేనే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందని గుర్తుచేశారు. భారతదేశ 18వ సార్వత్రిక ఎన్నికలను ఎన్నికల కమిషన్ దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ఈ క్రతువులో పాల్గొన్న ఎన్నికల కమిషన్ కి, కోట్లాదిమంది ఎన్నికల సిబ్బందికి మా వేదిక తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చు తగ్గించే సంస్కరణలు తేవాలని సూచించారు. పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు పోటీచేసే అభ్యర్థులకు ముందుగా రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పరిపాలన పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ఓటర్లకు తమ హక్కులు, విధులు బాధ్యతలు తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని, ఓటరు ఎక్కడి నుంచైనా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సంస్కరణలను తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేదిక ప్రతినిధులు ఎం ఎస్ ఎన్ మూర్తి, లంక సాంబమూర్తి, లోకేష్, ఎస్.కోట నియోజకవర్గ ఎలక్షన్ సెల్ ప్రతినిధి మురళి పాల్గొన్నారు.

వర్షాలతో పంట నష్టం

గ్రామ రైతు ఆందోళన

విశాలాంధ్ర-తెర్లాం: పూనవలస పంచాయతీలో పూనవలస గ్రామానికి చెందిన వద్దాది సూర్యనారాయణ సన్నాఫ్ లేట్ అప్పలస్వామి రైతుకు సంబంధించిన బీరపాదులు సుమారు 40 సెంట్లు అలాగే ఒక ఎకరా ములంతోటకు ఇటీవల కురిసిన వర్షాలకు, వీచే గాలులకి పంట నష్టం జరిగిందని రైతు వాపోయాడు. ఈ పంటను రెవెన్యూ అధికారులు వచ్చి పరిశీలించారని రైతు సూర్యనారాయణ విలేకర్ తో తెలిపారు.

రోడ్లపై చెత్తాచెదారంతో గ్రామాలు

దుర్వాసనతో అల్లాడుతున్న జనం

విశాలాంధ్ర-వంగర : ఎటుచూసినా చెత్త చెదారం, మరోవైపు దుర్గంధం, ఇదీ వంగ మండలంలోని మడ్డువలస నిర్వాసిత గ్రామాలలో పరిస్థితి. ప్రాజెక్టు వల్ల కొన్ని వేల ఎకరాలకు నీరందించి వారి బాగోగులకు ఎంతో ఉపయోగపడుతున్న ఈ ప్రాజెక్ట్, ఈ డ్యాంలో ముంపునకు గురైన గ్రామాల్లో వేల కుటుంబాల వారు పూర్తిగా నిరాశ్రయులయ్యారు. కొత్తగా నిర్మించుకొన్న కొత్త గ్రామాల్లో ఇప్పటికీ కూడా సౌకర్యాలు లేక గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు సరిపడే స్థలాలు లేక పోవటం, రైతులకు పశువులు కట్టేందుకు కొన్ని గ్రామాల్లో పసు శాలలు లేకపోవటం, అంతే కాకుండా, ఈ కొత్త గ్రామాల్లో ఇళ్ళల్లో చెత్తా, చెదారాన్ని పెంటలు వేసు కొనటానికి స్థలాలు లేకపోవటంతో రోడ్లు మీదనే చెత్తా, చెదారం వేస్తున్నారు. రోతలు వేసుకొనేందు స్థలాలు లేవు. దీంతో నలుగురు వెళ్ళే ప్రధాన తారు, తదితర రోడ్లు మీదనే వీటిని వేయటం వల్ల దుర్గంధమైన వాసనతో గ్రామాల్లో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. పరిసరాల్లో ఈ విధంగా కంపుకొడుతున్నప్పటికీ, నిర్వాశితలలో కనీసం రైతులకైననూ రోతలు, చెత్తను వేసుకొనేందుకు సరిపడే స్థలాలు లేనందున ఆయా గ్రామాల పరిస్థితులు దుస్థితి ఈ విధంగా ఉంది. మడ్డువలస. ప్రాజెక్టులో మగ్గూరు, కొట్టిశ, లక్ష్మింపేట గుడివాడ అగ్రహారం, దేవకి వాడ గ్రామాలు పూర్తిగాను గ్రామాలు, భూములు పూర్తిగా ముంపునకు గురయ్యాయి. అంతేకాక పటువర్ధనం, గీతనాపల్లి, చినదేవకివాడ, పెద దేవకివాడ,నూక లవాడ, విపిఆ ర్ పేట, నరేంద్రపురం గ్రామాలు పాక్షికంగాను ముంపునకు గురయ్యాయి. ఈ గ్రామాల్లో పటువర్ధనం, గీతనాపల్లి, నూకలవాడ గ్రామాల వారు గ్రామాలు ముంపునకు గురికాక పోవటం వల్ల నిర్వాసిత కుటుంబాలు వారు అచ్చటనే పూర్తిగా సర్వస్వం కోల్పోయిన మగ్గూరు, కొట్టిశ, లక్ష్మింపేట, గుడివాడ అగ్రహారం దేవకివాడ గ్రామాల వారికి నాడు 2002లో నిర్వాసిత గ్రామాల సమీపానగల గ్రామాల వద్దను ఇళ్లస్థలాల ఇచ్చారు. నిర్వాసితులకు ఇళ్లస్థలాలు కేటాయించారు. అక్కడ ఇచ్చిన ఇళ్ల స్థలాలు చాలీచాలని స్థలాలు కేటాయించటంతో అప్పటికి.ఉన్నటువంటి కుటుంబాల వారికి ఒక్క ఇళ్లనిర్మాణం వరకే స్థలాలు కేటాయించటంతో మెట్ట మగ్గూరు, ఓని మగ్గూరు, కొట్టిశ, లక్ష్మింపేట, దేవకువాడ, చినదేవకివాడ తదితర గ్రామాల వారు కొత్త స్థలాల్లో 2240 కుటుంబాల వారు కొత్త గ్రామాలను ఏర్పాటుచేసుకొన్నారు. కొత్త గ్రామాలు ఏర్పాటు చేసుకొన్న వద్ద సరిపడే స్థలాలు కేటాయించకపోవటం వల్ల ఈ గ్రామాల వారికి పశువులశాలలు, చెత్తా, చెదారం, రోతలు వేసుకోవటానికి స్థలాలు లేకపోవటంతో, ప్రధాన అర్ అండ్ బీ రోడ్డు తదితర ప్రజలు తిరిగే ప్రదేశాల్లో వీటిని వేయకతప్పడం లేదని వారు చెబుతున్నారు. రోడ్లు మీదనే చెత్తాచెదారం వేయటంతో ప్రజలు, ప్రయాణీకులు కంపు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కొత్త గ్రామాలలో పెంటకుప్పలు, పశువులు శాలలు నిర్మించుకొనేందుకు నిర్వాసితులకు అదనంగా స్థలాలు కేటాయించాలని ఆయా గ్రామాల వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపుదలకు వేసవి శిబిరాలు దోహదం

డీపీఆర్వో రమేష్

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని గురజాడ కేంద్ర గ్రంథాలయంలో 24 రోజుల పాటు విద్యార్థుల కోసం నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, కంప్యూటర్ లపై ప్రాథమిక స్థాయి అవగాహన కల్పించడం, సంగీతం, చిత్రలేఖనం వంటి అంశాల్లో యీ రంగాల్లోని నైపుణ్యత గలవారితో ఉచిత శిక్షణ ఇచ్చారు. శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులు తాము శిక్షణలో నేర్చుకున్న అంశాలను కేంద్ర గ్రంథాలయంలో ప్రదర్శించారు. విద్యార్థిని షణ్ముఖప్రియ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన బాలలు పలు గీతాలను ఆలపించడంతోపాటు నృత్య ప్రదర్శనలు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.లక్ష్మి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో 24 రోజుల శిక్షణ కార్యక్రమంలో స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులు రాజశేఖర్, ఈశ్వర్, నృత్య సంగీత శిక్షణ ఇచ్చిన షణ్ముఖప్రియలకు యీ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి డి.రమేష్, వయోజనవిద్య ఉప సంచాలకులు సోమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి లక్ష్మి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. యీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ. రమేష్ మాట్లాడుతూ పిల్లలో సృజనాత్మక శక్తి పెంపొందించేందుకు, వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు వేసవి శిక్షణ శిబిరాలు దోహదపడతాయని అన్నారు. విద్యాసంస్థల్లో పూర్తిగా పాఠ్యాంశాలు నేర్చుకోడానికి మాత్రమే పరిమితమవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వేసవి శెలవులను తమకు ఆసక్తిగల అంశాల్లో తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొనేందుకు విద్యార్థులు వినియోగించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. యీ శిబిరాన్ని నిర్వహించిన గ్రంథాలయ సంస్థను అభినందించారు. వయోజనవిద్యాశాఖ డి.డి. సోమేష్ మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అదే సమాజంలో వారికి గుర్తింపు ఇస్తుందని విద్యార్థులకు సూచించారు. టి.వి., మొబైల్ ఫోన్ వంటి వాటిపై తమ సమయాన్ని వృధా చేయకుండా విద్యపై అధికంగా దృష్టి పెడితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు వుంటుందన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి లక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు ఆచారి తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాల్లో ప్రతిభ కనబరచిన బాల బాలికలకు బహుమతులు అందజేశారు.

కూటమి విజయంపై కిమిడి రామ్ మల్లిక్నాయుడు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల వెలువడిన ఫలితాల్లో తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అనూహ్య విజయానికి మూల స్తంభం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అని తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక నటరాజ్ రెసిడెన్సి నందు ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇవ్వగలం పేరుతో ప్రారంభించిన పాదయాత్రను ప్రజాగణంగా మార్చి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేశారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి అనూష విజయానికి తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన బిజెపి పార్టీలు తమ పూర్తి సహాయ సహకారాలని అందించాయని మీ విజయోత్సవంలో ఆయా పార్టీలు కూడా భాగస్వాములు అయ్యారని ఆయన అన్నారు. రాష్ట్రంలో వచ్చిన అనూహ్య ఫలితాలు ఓటమి నాయకులకు వారి పనితీరుకు నిదర్శనమని ఆయన అన్నారు. అత్యధిక ఫలితాలు తో త్వరలో రాష్ట్రంలో ఏర్పడబోయే ప్రభుత్వంపై మరింత బాధ్యత పడిందన్నారు. ఇంతటి భారీ విజయంతో నారా లోకేష్ కి పవన్ కళ్యాణ్ కి బిజెపి నాయకులకు ఆయన శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రజా రంజిక పాలన అందించనున్నామని, అవినీతి రహిత పరిపాలన ప్రజలకు చేరువు చేయనున్నామని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను అన్నింటిని పూర్తిస్థాయిలో అమలు జరిపి ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందించనున్నావని ఆయన అన్నారు. ఏరా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేయనున్నారని ఆయన అన్నారు.